ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 28.09.2025 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. వచ్చే పర్వదినాలలో జీఎస్టీ పొదుపు పండుగను కూడా చేసుకోవాలని , స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రజలకు పిలుపునిచ్చారు.

2. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహిస్తామని బీజేపీ నాయకులు, శ్రేణులు ప్రతిజ్ఞ చేశారు.

3. ఫ్యూచర్ సిటీ డెవెలప్మెంట్ అథారిటీ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునాది రాయి వేశారు.

4. రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో అక్కడక్కడా ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మెట్ అధికారులు యెల్లో అలర్ట్ జారీ చేశారు.

**ప్రధానమంత్రి - ఎంకెబి**

దేశంలో జీఎస్టీ పొదుపు పండుగ మొదలయ్యిందని, అందరం స్వదేశీ నినాదాన్ని అనుసరిద్దామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. రాబోయే పండుగలను స్వదేశీ ఉత్పత్తులతోనే చేసుకుందామని ప్రతిజ్ఞ చేద్దామన్నారు. నెలనెలా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆకాశవాణి వేదికగా దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ఈరోజు ప్రసారం అయ్యింది.  ఈ సందర్భంగా పలు అంశాలను ప్రధానమంత్రి ప్రజలతో పంచుకున్నారు. ఈ పండుగల సీజన్ లో 'వోకల్ ఫర్ లోకల్' భావనను షాపింగ్ మంత్రంగా చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో తయారయ్యే వస్తువులు కొనడం ద్వారా ఆ తయారీ దారుల వెనకున్న కుటుంబాలకు కూడా అండగా నిలవాలని ప్రధానమంత్రి అన్నారు.

**సౌండ్ బైట్ - జీఎస్టీ, స్వదేశీ**

స్త్రీ శక్తిని ఉత్సవంగా జరుపుకునే ఈ నవరాత్రుల సమయంలో అసాధ్యమైన పరిస్థితులనూ అధిగమిస్తోన్న మహిళలకు ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. ఇందులో భాగంగానే.. నావికాసాగర్ పరిక్రమలో భాగంగా ఎనిమిది నెలలపాటు నిరంతరాయంగా సముద్రంలో పర్యటించిన ఇద్దరు నౌకాదళ లెఫ్టినెంట్ కమాండర్ల గురించి ప్రస్తావించారు. లెఫ్టినెంట్ కమాండర్లు దిల్నా, రూపలతో ప్రధానమంత్రి ముచ్చటించారు.

**సౌండ్ బైట్ -  నావికాసాగర్ పరిక్రమ**

దేశ సంస్కృతిని సజీవంగా ఉంచే మన పండుగలు చాలా ప్రత్యేకమైనవని ప్రధానమంత్రి తెలియజేశారు. దీపావళి తర్వాత వచ్చే ఛఠ్ పండుగ ప్రపంచ పండుగగా మారుతోందని ఈ క్రమంలో ఛఠ్ పూజను యునెస్కో సాంస్కృతిక వారసత్వ జాబితాలో చేర్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రధానమంత్రి చెప్పారు.

**సౌండ్ బైట్ -  ఛఠ్ పూజ**

గాంధీ జయంతి సందర్భంగా అందరూ ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. వోకల్ ఫర్ లోకల్ హ్యాష్ ట్యాగ్ తో ఖాదీని ప్రోత్సహిస్తోన్న పైనాన్ని సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలని కోరారు.

**సౌండ్ బైట్ - ఖాదీ**

అలాగే, మన చేనేత, హస్త కళారంగాన్ని కూడా ప్రోత్సహించాలని ప్రధానమంత్రి చెప్పారు. సంప్రదాయం, నవీన ఆవిష్కరణలు కలిపితే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని సోదాహరణంగా వివరించారు.

**సౌండ్ బైట్ - చేనేత**

రానున్న విజయదశమి చాలా ప్రత్యేక మైనదని పేర్కొన్న ప్రధానమంత్రి.. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి ఈ దసరాకు వందేళ్లు పూర్తవుతోందని అన్నారు. డాక్టర్ హెడ్గేవార్.. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ను స్థాపించారని గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్ గొప్ప జాతీయ సేవ యాగాన్ని గురూజీ గోళ్వాల్కర్ మరింత ముందుకు తీసుకు వెళ్లారని చెప్పారు. ఆర్ఎస్ఎస్ వందేళ్లుగా అవిశ్రాంతంగా, నిరంతరాయంగా దేశానికి సేవచేసే పనిలో నిమగ్నమై ఉందన్నారు.

**సౌండ్ బైట్ - ఆర్ఎస్ఎస్**

వచ్చే నెల 7వ తేదీన మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్న ప్రధానమంత్రి.. భారతీయ సంస్కృతికి మహర్షి వాల్మీకి పునాది వేశారని చెప్పారు. నిషాదరాజు, శబరిమాతలతో మాత్రమే రాముడు పరిపూర్ణం అయ్యాని వాల్మీకి రామయణం చెబుతోందన్నారు. అందుకే అయోధ్యలో రామాలయం ప్రాంగణంలో మహర్షి వాల్మీకి, నిషాదరాజు ఆలయాలు నిర్మితమయ్యాయని, రామ్ లల్లాను దర్శించుకునేందుకు అయోధ్యకు వెళ్లిన వాళ్లందరూ మహర్షి వాల్మీకి, నిషాదరాజు ఆలయాలను కూడా సందర్శించాలని ప్రధానమంత్రి కోరారు.

**సౌండ్ బైట్ - అయోధ్య**

కేంద్ర మంత్రి -MKB:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని కేంద్ర బొగ్గు గనుల శాఖామంత్రి G కిషన్ రెడ్డి హైదరాబాద్ లో స్థానిక ప్రజలు , BJP కార్యకర్తలతో కలసి TV లో వీక్షించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నాగార్జున నగర్ కమ్యూనిటీ హాల్ లో ఈ కార్యక్రమాన్ని వీక్షించారు.

ఇలా ఉండగా , ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని BJP రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు N రామచందర్ రావు, ఇతర సీనియర్ నాయకులు వీక్షించారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ , ప్రధాని మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ స్థానిక, స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలనీ కోరారు.

MSL

మన్ కీ బాత్ స్పందన

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విన్న పలువురు ఆకాశవాణికి తమ స్పందనను తెలియజేశారు.

**ANNOUNCEMENT**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పునఃప్రసారమవుతుంది

ఫ్యూచర్ సిటీ:

రంగారెడ్డి జిల్లా మీర్ ఖాన్ పేటలో ఏర్పాటవుతున్న ఫ్యూచర్ సిటీలో భాగంగా - ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనానికి ముఖ్యమంత్రి రేవంటరెడ్డి పునాదిరాయివేశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు శ్రీధర్ బాబు , అడ్లూరి లక్ష్మణ్ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి పలువురు సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
హైదరాబాద్ మెట్రోపాలిటిన్ డెవెలప్మెంట్ ఆధారిటీ ఏర్పాటు చేసియన్ నమూనాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పరిశీలించారు.
కాగా, రావిర్యాల నుంచి అమనగల్ వరకు నిర్మించ తలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్- 1 నిర్మాణానికి కూడా ముఖ్యమంత్రి భూమిపూజ చేయనున్నారు. ------MSL

వెదర్

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఒడిశాలోని గోపాల్‌పుర్ వద్ద తీరం దాటింది. వాయుగుండం తెలంగాణ మీదుగా మహారాష్ట్ర , గోవా వరకు 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిందని పేర్కొంది. ఉపరితల ద్రోణి ప్రభావంతో ఈ రోజు , రేపు తెలంగాణలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

పీఎన్, డెస్క్

పర్యాటకం:

రాష్ట్ర ప్రభుత్వ బతుకమ్మ సంబరాల్లో భాగంగా హైదరాబాద్ LB స్టేడియంలో బైక్ , సైకిల్, స్కేటర్స్ ర్యాలీని రాష్ట్ర పార్యాటక శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ఉదయం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సైక్లిస్టులతో కలసి కొంత దూరం సైకిల్ పై ర్యాలీలో పాల్గొన్నారు.

MSL